

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

శనివారం,31 మే 2025

8 పేజీలు


## నేడు జూన్ నెల ఎన్టీఆర్ భరోసా

# ఫింఛన్లు పంపిణీ

- 2,58,804 మందికి రూ.113.00 కోట్లు విడుదల
- స్పౌస్ పెన్షన్‌లు 2,967 మందికి 12న పంపిణీ



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా కింద ప్రభుత్వం అందించే జూన్ నెల పింఛన్‌లను ఈనెల 31నే లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు.జూన్ 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. జూన్‌నెలా పింఛన్ల పంపిణీ మే,31వతేదీ ఉదయం7.00 గంటల కల్లా ప్రారంభిం చాలన్నారు.మే 31వ తేదీన ఫింఛన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి జూన్ 2వతేదీన పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పింఛన్లు ముందస్తు పంపిణీ విషయాన్ని లబ్ధిదారులకు వ్యక్తిగతంగా తెలియ జేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో జూన్ నెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు సంబంధించి 2,58,804 మంది ఫింఛన్ దారులకు రూ.113.00కోట్ల రూపాయిలు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.వీలైనంతవరకుఈనెలమే 31వ తేదీనే నూరుశాతం పంపిణీ పూర్తిచేసేలా అధికారులు అందరూచర్యలుతీసుకోవాలన్నారు. ఫింఛన్ పంపిణీకి నిర్ధేశించిన 5253 మంది సిబ్బంది తప్పకుండా మే 31వతేదీ ఉదయం 7గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. ఫింఛన్ పంపిణీలో ఎక్కడైనా ఏఒక్క పొరపాటు జరగకుండా ఫింఛన్లు పంపిణీ జరగాలని స్పష్టం చేశారు.

- తరువాయి 2లో..




## యోగాంధ్రకు పెద్దఎత్తున

# ప్రజల భాగస్వామ్యం

- వీడియో కాన్ఫిరేన్స్‌లో
జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వెల్లడి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** యోగాంధ్రకార్యక్రమంలో జిల్లాలో పెద్దఎత్తున ప్రజలను భాగస్వామ్యములను చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి విజయానంద్‌కు చెప్పారు.యోగాంధ్ర కార్యక్రమంపై శుక్రవారం సాయంత్రం సంబంధిత శాఖల కార్యదర్సులతో రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధానకార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలోని 2.20 కోట్ల మంది ప్రజలను యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేటట్లుచర్యలు తీసుకోవాలని,జూన్,21వ తేదీన ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో లక్ష ప్రదేశాలలో యోగాకార్యక్రమాలు నిర్వహించేలాచర్యలు తీసుకోవాలన్నారు. ప్రముఖ పర్యాటక ప్రదేశాలు,ఆధ్యాత్మిక కేంద్రాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో యోగాంధ్ర పోటీలు నిర్వహించాలన్నారు. ప్రపంచ యోగ దినోత్సవం అనంతరం కూడా యోగాను ప్రతీ ఒక్కరూ కొనసాగించేలా ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈసందర్భంగా జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంపై తీసుకుంటున్న చర్యలను

- తరువాయి 2లో..

# ఉద్యోగం పేరుతో రూ.3లక్షలు కాజేసిన నిందితుడి అరెస్టు

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 250/2025 యు/ఎస్ 318(4), 319(2), 336(2), 336(3), 338 కేసులో ముద్దాయి షేక్ రసూల్ కలకాడ వయస్సు 60ను పోలీసులు అరెస్టు చేశారు. ఏలూరు జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో భీమడోలు సిఐ యు.జె. విల్సన్, ఎస్ఐ వై.సుధాకర్ ఆధ్వర్యంలో అరెస్టు చేశారు.కేసు నేపథ్యం విధంగా ఉంది. ఫిర్యాదుదారు కుక్కల నాగ మల్లేశ్వరరావు, శారీరకంగా వికలాంగుడు,భీమడోల్‌లో పవన్‌సెల్ పాయింట్‌లో సేల్స్ మెన్‌గా పనిచేస్తున్నారు. ముద్దాయిలు తమకు ఎ.పి.ప్రభుత్వ మంత్రులతో సాన్నిహిత్యం ఉన్నట్లు చెప్పి,రూ.3 లక్షలు తీసుకుని నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్ ఇచ్చారు. ఫిర్యాదుదారు విషయం తెలుసుకుని భీమడోలు పోలీస్ స్టేషన్‌లో

- తరువాయి 2లో..



## ఆర్థిక ఇబ్బందులతో

# కుటుంబం ఆత్మహత్యాయత్నం

## : ఒకరి మృతి



(ఫైల్ ఫోటో)

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** జంగారెడ్డిగూడెంలో ఓకుటుంబం ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఘటనలో ఆకుటుంబ యజమాని శుక్రవారం మరణించినట్లు జంగారెడ్డిగూడెం డిఎస్‌పి యు.రవి చంద్ర మీడియాకు తెలిపారు.పట్టణానికి చెందిన మంగినసత్యదుర్గా చంద్రరావు (చంద్రం) భార్య కృష్ణ జ్యోతి, కుమారుడు దుర్గా చరణ్,కుమార్తె కోమలి గురువారం కూల్ డ్రింక్‌తో కలుపు మందు త్రాగారు. దీనిని గమనించిన చుట్టు పక్కలవారు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వీరిని మెరుగైన వైద్యం కోసం గుంటూరు జనరల్ ఆసుపత్రికి తరలించారు.ఆర్థిక ఇబ్బందులు, అప్పులు కారణంగా ఈకుటుంబం ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించినట్లు ప్రాథమిక సమాచారం.ఇదేవిషయన్ని డిఎస్పీ రవి చంద్ర మీడియా దృష్టికి తీసుకురాగా ఆయన మాట్లాడుతూ ఈసంఘటనలో మంగిన చంద్రం గుంటూరు ఆస్పత్రిలో మరణించారని మిగిలిన కుటుంబ సభ్యులకు వైద్యం జరుగుతుందని తెలిపారు ఆర్థిక ఇబ్బందుల వలన మరణించినట్లుగా ప్రాథమిక సమాచారం బట్టి తెలుస్తోందని పూర్తి దర్యాప్తు అనంతరం వివరాలు వెలువడతాయని తెలిపారు.

# శారీరక,మానసిక ఆరోగ్యానికి యోగ సంజీవని

## ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యగా చేసుకోవాలి





**భీమవరం,మేజర్‌న్యూస్ :** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారంభీమవరంలోనిఅల్లూరి సీతారామ రాజు సాంస్కృతి కేంద్రం ప్రాంగణంలో యోగ అభ్యసన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు.సుమారు 150మంది పాల్గొన్న కార్యక్రమంలోయోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం అభ్యాసన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను దిన చర్యగా చేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. శారీరక, మానసిక దృఢత్వానికి యోగ సంజీవని అన్నారు. మహిళలలో స్పూర్తి నింపేందుకు తాను ప్రతి రోజు యోగా కార్యక్రమానికి హాజరవుతున్నానన్నారు. మహిళలు తమ జీవిత భాగస్వామికి కూడా యోగ పై అవగాహన కల్పించి కలిసి యోగా కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. జిల్లా, డివిజన్,గ్రామ,వార్డు స్థాయిలలో కూడా ఈ యోగా

- తరువాయి 2లో..

# ప్రజా అవసరాలకు పెద్దపీట - కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో ప్రజా అవసరాలకు పెద్దపీట వేస్తూ కోట్లాది రూపాయలు వెచ్చించి యుద్ధప్రాతిపదికన అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు గవరవరంలోని (శనివారపు పేట కాజ్ వే అటాచ్ మెంట్ రోడ్డు సెయింట్ ఆన్స్‌కాలేజ్‌వద్ద) నుండి సత్రంపాడు అడ్డరోడ్డు వరకు నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక బిషప్ హౌస్ వద్ద ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజా అవసరాలను గుర్తించడంలో కూటమి ప్రభుత్వమెప్పుడూ ముందుంటుందన్నారు. ఇదేక్రమంలో గత నలభైయాళ్ళుగా నిర్లక్ష్యానికి గురైనఈరహదారి నిర్మాణానికి శరవేగంగా చర్యలు తీసుకున్నామ న్నారు. అందుకు అవసరమైన నిధులు కేటాయించడంతో పాటా ఆర్అండ్‌బి మంత్రితో మాట్లాడి 90లక్షల రూపాయల నిధులను కూడా తీసుకురావడం జరిగిందన్నారు. ఈ రోడ్డును నిర్మించేందుకు 26 విద్యుత్ స్థంభాలనుమార్చాలన్న ఆయన దానిపై సంబంధిత అధికారులతో మాట్లాడి,అందుకు అవసరమైన 5లక్షల 20వేల రూపాయల నిధులనుకూడా కార్పొరేషన్ నుండి కేటాయించామన్నారు. ఇవేమి పట్టని కొందరు నాయకులు ఇంట్లో కూర్చొని విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. అటువంటి వారు క్షేత్రస్థాయికి వచ్చి మాట్లాడాలనీ, అంతేగానీ అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదన్నారు. విమర్శలు చేసే వారంతా నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఏం చేయాలో సలహాలిస్తే అవికూడా తాను గౌరవంగా స్వీకరిస్తానంటూ ఎమ్మెల్యే చంటి తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు,కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు,నాయకులు అమరావతి అశోక్,గూడవల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాయుడుపాలెం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**పెదవేగి,మేజర్ న్యూస్ :** పెదవేగి మండలం విజయరాయి సెక్షన్ రాయుడుపాలెం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న రత్నాలగుంట,రాయుడుపాలెం,కొండలరావుపాలెం,లేల్లగూడెం గ్రామాలకు మరమ్మతుల నిమిత్తం ఈ నెల 31వ తేదీ శనివారం ఉదయం 7గంటల నుండి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కనుక వినియోగదారులు గమనించి సహకరించవలని కోరారు.

## నేడు విజయరాయి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**పెదవేగి,మేజర్‌న్యూస్ :** పెదవేగి మండలం,విజయరాయి సెక్షన్ విజయరాయి సబ్ స్టేషన్ పరిధిలోఉన్న విజయరాయి,గాంధీ నగర్,జంగళవారిపేట ముత్తనవేడు, గ్రామాలకు మరమ్మతుల నిమిత్తం ఈ నెల 31వ తేదీ శనివారం,ఉదయం 7గంటల నుండి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒకప్రకటనలో తెలిపారు. కనుక వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా కోరారు.

## నేడు బాపిరాజుగూడెంలో విద్యుత్‌కు అంతరాయం

**పెదవేగి,మేజర్‌న్యూస్ :** పెదవేగి మండలం, విజయరాయి సెక్షన్ బాపిరాజు గూడెం సబ్ స్టేషన్ పరిధిలోఉన్న బాపిరాజు గూడెం రామచంద్రాపురం, నడిపల్లి, గ్రామాలకు మరమ్మతుల నిమిత్తం ఈ నెల 31వ తేదీ శనివారం, ఉదయం 7గంటల నుండి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదలచేయబడునని ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కనుక వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా కోరారు.

## గృహ నిర్మాణ శాఖ ఎండీ ఆకస్మిక తనిఖీలు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ యం.శివప్రసాద్ శుక్రవారం గోపాలపురం నియోజకవర్గం పరిధిలోని ద్వారకా తిరుమల మండలం గుణ్ణంపల్లి, దేవరపల్లిమండలం ఎర్నగూడెంలల్లో హౌసింగ్ కాలనీలోలను ఆకస్మిక తనిఖీ చేశారు.

## యోగ ట్రైనిలకు శిక్షణ కార్యక్రమం

**పెదవేగి,మేజర్‌న్యూస్ :** యోగాంధ్రకార్యక్రమంలో గ్రామస్థాయి యోగా ట్రైనిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు యంపిడివో పి.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో 70 మంది ట్రైనీలు పాల్గొన్నారన్నారు.వీరికి రాయన్నపాలెం జెడ్పి హైస్కూల్‌కుచెందిన ఉపాధ్యాయులు రఫీ, కొప్పాక హైస్కూల్‌కు చెందిన శ్రీనివాస్‌లు శిక్షణ అందించారన్నారు.

## రోడ్డు ప్రమాదం కేసులో ముద్దాయికి 6 నెలల జైలు శిక్ష ,జరిమానా

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 129 /2022 కేసులో ముద్దాయి కి ఆరు నెలల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.రావాడ శ్రీనివాసరావు తండ్రి కూర్మయ్య వయస్సు 38 సంవత్సరములు మాదేపల్లి ఇందిరమ్మ కాలనీ వెంకటాపురం పంచాయతీ ఏలూరు మండలం అనువానికి ఏలూరు స్పెషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ (ఎక్సైజ్)కె.స్పందన ఈ కేసు విచారణ అనంతరం సదరు యాక్సిడెంట్ చేసినందుకు ఆరు నెలల సాధారణ కారాగార శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధించారు.ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడే విధంగా ఏపీపీ ఖాసీం ప్రాసిక్యూషన్ నిర్వహించగా ఏలూరు రూరల్ కోర్టు హెడ్ కానిస్టేబుల్ నాగేంద్ర సహకరించారు.

## చర్చి ఆధ్వర్యంలో ఉన్న స్థలాన్ని అడంగల్‌లో చేర్చాలి : ఆర్డిఓకి వినతి



**నరసాపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని రుస్తుం బాధ పంచాయతీ గాది వార తోటలో ఉన్న సెవెంత్ డే చర్చ్ ఆధీనంలో ఉన్న స్థలాన్ని అడంగల్ లో చేర్చాలని కోరుతూ సంఘస్తులు ఆర్డీవో దాసి రాజుకు శుక్రవారం వినతి పత్రం అందించారు. 1931లో సంఘం పేర ఈ స్థలం రిజిస్టర్ అయి ఉన్నదని, అప్పటినుండి ఆస్థలం సంఘం ఆధీనంలోనే ఉన్నదని ఆర్డీవోకు వివరించారు.

ఇప్పటివరకు అడంగల్‌లో చేర్చక పోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పత్రాలను పరిశీలించి సంఘానికి న్యాయం చేయాలని వారు కోరారు.

# ఉదయం 8 గంటల నుండి రేషన్ సరుకులు ఇవ్వాలి

### - తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా ఉన్నతాధికారుల సూచనల మేరకు రేషన్ షాపులు నిర్వహించే డీలర్లు ఉదయం 8 గంటలనుండి 12 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8గంటల వరకు వినియోగదారులకు సరుకులు అందజేయాలని తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ డీలర్లకు తెలిపారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నరసాపురంమండలం,అర్బన్‌కు సంబంధించిన డీలర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ షాపుల దగ్గరే సరుకులు తీసుకోవాలని, జూన్ 1వ తేదీన ప్రజా ప్రతినిధులతో షాపులు తిరిగి ప్రారంభించాలన్నారు.ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు సరుకులు అందజేయాలన్నారు. దివ్యాంగులు,అనారోగ్యానికిగురై మంచాన ఉన్నవారు, వృద్ధులకు డీలర్లు ఇంటి వద్దనేసరుకులు అందిస్తారని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం డీలర్లు క్రమం తప్పకుండా నిర్దేశించిన సమయాలలో సరుకులు అందజేయాలని వినియోగదారుల నుండి ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన చర్యలు తీసుకుంటామన్నారు.

### నేడు జూన్ నెల ఎన్టీఆర్ భరోసా

# ఫించన్లు పంపిణీ

మొదటిపేజి తరువాయి

అలాగే ఫించన్ దారులకు ఫించన్ తప్పకుండా ఇంటి వద్దనే ఇవ్వాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లో 300 మీటర్స్‌లోపు పంపిణీ చేయాలని, ఎ కారణం చేతనైన చెయ్యవలిసి వస్తే కారణం యాప్ నందు నమోదు చేయాలన్నారు.ఫించన్ పంపిణీ సమయంలో ఎటువంటి అవినీతి జరిగినా క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఫించన్ దారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి ఫించన్ పంపిణీ దారులకు ముందుగా నమస్కారం చేసి గౌరవం ఇవ్వాలని జిల్లాలోని అందరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు, మునిసిపల్ కమిషనర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే జూన్‌నెల ఫించన్ పంపిణీ సమయంలో ప్రభుత్వ సందేశం తప్పని సరిగా వినిపించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో స్పౌస్ పెన్షన్ల కింద మంజూరైన 2,967 పెన్షన్ల ను జూన్ 12 వ తేది న ప్రత్యేక కార్యక్రమం ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జూన్ నెల పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్.విజయరాజు,జిల్లా పరిషత్ సి.ఇ.ఓ, భీమేశ్వరరావు,జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డి.నీలాద్రి,జిల్లా పంచాయతి అధికారి కె.అనురాధ లను కలెక్టర్ ఆదేశించారు.

### యోగాంధ్రకు పెద్దఎత్తున

# ప్రజల భాగస్వామ్యం

మొదటిపేజి తరువాయి

జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సిఎస్‌కి తెలియజేస్తూ జిల్లాలో 8.30 లక్షల మంది ప్రజలను యోగా కార్యక్రమంలో పాల్గొనేలా లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, ఇంతవరకు 4.12 లక్షల మంది ప్రజలు యోగా కార్యక్రమంలో నమోదై, యోగా చేస్తున్నార న్నారు.జాయింట్‌కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి,డిఆర్ఓ వి.విశ్వేశ్వర రావు, జెడ్పిసిఈఓ కె.భీమేశ్వరరావు, డిఆర్డిఏ పీడీ విజయరాజు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఉద్యోగం పేరుతో రూ.3లక్షలు

# కాజేసిన నిందితుడి అరెస్టు

మొదటిపేజి తరువాయి

ఫిర్యాదు చేశారు. ముద్దాయి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ, ఉద్యోగాల కోసం నమ్మించి నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చి డబ్బులు దోచుకుంటాడు. రెండవ అబ్బాయి అల్తాఫ్ కూడా నకిలీ సంతకాలతో లెటర్లు తయారు చేస్తాడు.

ముద్దాయి సంబంధిత కేసులు ఈ విధంగా ఉన్నాయి.పూళ్ళ గ్రామం ఏపీ పోలీసు శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని 20 లక్షలు తీసుకున్న కేసు (ప్రస్తుతం కోర్టులో).దేవినేనివారిగూడెం: సుంకవల్లి శ్రావణ్ కుమార్. పోలం కాజేయడానికి నకిలీ చెక్కులు ఇచ్చి మోసం.భీమడోలు: కుక్కల నాగ మల్లేశ్వరరావు వద్ద 3 లక్షలు తీసుకుని నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్ ఇచ్చారు.ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన అధికారులను ఏలూరు జిల్లా ఎస్పీకెప్రతాప్‌శివకిషోర్‌అభినందించారు. యు.జె. విల్సన్, సిఐ,వై .సుధాకర్, ఎస్ఐ భీమడోలుఎస్ . శ్రీనివాస రావు,హెచ్‌సి 1781, ఎస్‌కెఎస్ బాజీహెచ్‌సి-555 ఎం.వెంకటేశ్వరరావు,పీసీ2378నిజిల్లా ఎస్పీ అభినందించారు.

### శారీరక,మానసిక ఆరోగ్యానికి

# యోగ సంజీవని

మొదటిపేజి తరువాయి

కార్యక్రమాలు ప్రతిరోజు జరుగుతున్నాయని ప్రజలు వారి సమీప ప్రాంతాలలో జరిగే యోగా కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.రామ చంద్రారెడ్డి, జిల్లా లేబర్ ఆఫీసర్ ఎ.లక్ష్మి,అల్లూరి సీతారామరాజు సంస్కృతిక కేంద్రం అధ్యక్షులు సుబ్బరాజు,కార్యదర్శి చెరుకువాడ సుబ్రహ్మణ్యం రాజు, సచివాలయ సిబ్బంది, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచితనానికి, మానవత్వానికి ప్రతిరూపం అంజిబాబు





– వైభవంగా రాష్ట్ర పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

**భీమవరం,మేజర్ న్యూస్** : పేదల మనసు గెలిచిన నేత, అభివృద్ధి పట్ల అంకిత భావం కలిగిన ప్రజాప్రతినిధి, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించే మనిషి ఇవన్నీ ఒకే వ్యక్తిని సూచిస్తున్నాయి – భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు). ఆయన పుట్టినరోజు సందర్భంగా మే 30న భీమవరం అల్లూరి శ్రీరామరాజు కళ్యాణ వేదికలో నిర్వహించిన వేడుకలు వందలాది అభిమానులతో,నాయకులతో,ప్రజలతో సందడిగా మారాయి.పుట్టినరోజు వేడుకలసందర్భంగా జనసేన, టీడీపీ ,బీజేపీ పార్టీల నాయకులు,కార్యకర్తలు, అధికారులు, వీరమహిళలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై అంజిబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా సత్కరించి, గజమాలతో ఆయనను అభినందించారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ 'ప్రజల మధ్య నడుచుకుంటూ, వారి కోసం తమ జీవితాన్ని అంకితంగా మారుస్తున్న నాయకుడు అంజిబాబు అని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే అంజిబాబు మీ ప్రేమ, ఆదరణ నా జీవితంలో మరచిపోలేనిది. భీమవరం అభివృద్ధే నా ధ్యేయం.

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తోడుగా ఉండటంతో అభివృద్ధికి మరింత బలపడింది. పేద విద్యార్థులు విద్యకు దూరంగా ఉండరాదన్నదే నా ఆశయం వారి ప్రతిభకు ప్రోత్సాహం ఇవ్వడమే నా కర్తవ్యం," అని అన్నారు.

# క్షయ వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు

– ని-క్షయ్ సంపర్క్ హెల్ప్ లైన్: 1800-11-6666(టోల్ ఫ్రీ)



**ఏలూరు,మేజర్ న్యూస్** : క్షయ రహిత సమాజం అందరి లక్ష్యం కావాలని, ఇందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో ఇంటెన్సిఫైడ్ టి.బి. ముక్త్ భారత్ ప్రచార కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి నిర్మూలన అవగాహన పోస్టర్లను, కరపత్రాలను కలెక్టర్ వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయన్నారు. క్షయ పోషణ అభియాన్ కింద క్షయ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. లక్షణాలు ఉన్నవారు సమీప ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించుకొని మందులు వాడాలని సూచించారు.

ప్రధాన మంత్రి టి.బి.ముక్త్ భారత అభియాన్ ప్రోగ్రాం కింద ఎవరైనా సరే క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని నిక్షయ్ మిత్రగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇందుకోసం ని-క్షయ్ సంపర్క్ హెల్ప్ లైన్ 1800-11-6666 టోల్ ఫ్రీని సంప్రదించవచ్చన్నారు. టి.బి.ని చికిత్స ద్వారానే కాకుండా నివారణ ద్వారా కూడా ఓడించాలన్నారు. నివారణతో సాధ్యమైనపుడు టి.బి. వ్యాధిని ఎందుకు విస్మరించాలన్నారు. దగ్గుమాత్రమే టి.బి. వ్యాధి లక్షణం కాదని, శారీరక ఆరోగ్యంలో ఆకస్మిక మార్పు తెమడతో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడటం, జ్వరం, ఛాతిలో నొప్పి, అలసట, నిరసం, ఏదైనా శరీరభాగంలో గుల్లలు,వాపు రావడం వంటి లక్షణాల కనిపించినట్లయితే సమీప ఆరోగ్య కార్యకర్తను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.ఆర్.మాలిని,డిఐఓ డా. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్రలో డ్వామా సిబ్బంది



**ఏలూరు,మేజర్‌న్యూస్**: యోగాంధ్ర మాస వేడుకల కార్యక్రమాల్లో డ్వామా సిబ్బంది పాల్గొంటుందని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.వెంకటసుబ్బారావు తెలిపారు. యోగాంధ్ర మాస వేడుకల కార్యక్రమాలు శుక్రవారం స్థానిక వట్లూరు టిటిడిసిలో నిర్వహించిన యోగాభ్యాసన కార్యక్రమంలో డ్వామాకు చెందిన పలువురు సిబ్బంది పాల్గొని యోగాభ్యాసనాలు చేశారు. యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, శారీరక, మానసిక ఉల్లాసం, ఒత్తిడి తగ్గించడం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆయన సూచించారు.

# ప్రపంచ మల్టిపుల్ స్క్లెరోసిస్ దినోత్సవం సందర్భంగా అవగాహన



**ఏలూరు,మేజర్ న్యూస్** : దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషన్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం శుక్రవారం మాదేపల్లి ప్రాదమిక ఆరోగ్యం కేంద్రం నందు మల్టిపుల్ స్క్లెరోసిస్ దినోత్సవం సందర్భంగా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కే.ఉమా మహేశ్వరరావు మల్టి పర్పస్ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పాల్గొన్నారు. అనంతరం ఉమా మహేశ్వరరావు మాటలాడుతూ "మల్టిపుల్ స్క్లెరోసిస్ (ఎం.ఎస్) అనేది ఒక స్వయం ప్రతిరక్షక వ్యాధి, ఇది కేంద్ర నాడీ వ్యవస్థను (మెదడు ,వెన్నుపాము) నిలిపివేయగలదు. మైలిన్ కోశం అనేది నరాల ఫైబర్ల చుట్టూ ఉన్న కొవ్వు కవచం, ఇది నాడీ కణాల వెంట విద్యుత్ ప్రేరణలను త్వరగా,సమర్థవంతంగా ప్రసారం చేయడంలో సహాయపడుతుందన్నారు. సంస్థ కో ఆర్డినేటర్ డీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు 2025 ప్రపంచ మల్టిపుల్ స్క్లెరోసిస్ దినోత్సవం థీమ్ 'నావిగేటింగ్ ఎంఎస్ టుగెదర్ దీని ప్రచార పేరు "మై ఎంఎస్ డయాగ్నసిస్" మల్టిపుల్ స్క్లెరోసిస్ ఉన్నవారికి ముందస్తు,ఖచ్చితమైన రోగ నిర్ధారణ ప్రాముఖ్యతను ఈ థీమ్ నొక్కి చెబుతుందన్నారు. జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు ఫిజియోథెరపీ , ఆడియోలాజి, స్పీచ్ అండ్ లాంగ్వేజ్ థెరపీ, సైకలాజి సేవలు,కృత్రిమ అవయువాలు అందిస్తామని" తెలియచేసారు. మరింత సమాచారం కొరకు 08812 – 249297,7386565469 నెంబర్ కి సంప్రదించాలని కోరారు.

# 1న కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**ఏలూరు,మేజర్ న్యూస్** : 1వ తేదిన ఏలూరు 1వ పట్టణంలో గల కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో 11కెవి మెయిన్ బజార్ ఫీడరు లైన్ల మరమత్తుల నిమిత్తం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపదల చేయబడునని ఆపరేషనల్ ఇ ఇ కెఎం అంబెద్కర్ తెలిపారు. కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో గల రిక్షా ఘాటి,ఏడు గోలీల సెంటర్, వేణు గోపాల స్వామి టెంపుల్,విజయ లక్ష్మి థియేటర్, బుద్ధ పార్క్, పంట కాలువ రోడ్డు,టీచర్స్ కాలనీ పరిసర ప్రాంతాల లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కనుక వినియోగదారులు సహకరించవలసినదిగా కోరారు.

# సీపీఐ నూతన కార్యవర్గం ఎన్నిక



**కుక్కునూరు,మేజర్ న్యూస్**: ఈ నెల 29న మండల కేంద్రంలో జరిగిన సీపీఐ కుక్కునూరు 16వ మండల మహాసభలో సీపీఐ కుక్కునూరు మండల సమితి నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. 9 మంది సభ్యులతో కూడిన మండల సమితిని ఎన్నుకోవడం జరిగింది. కుక్కునూరు మండల సమితి నూతన కార్యదర్శిగా కొన్నె. లక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సహాయ కార్యదర్శిగా కూరాకుల.బాబురావుల ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కొన్నె.లక్ష్మయ్య మాట్లాడాతు.ఏజెన్సీలో సీపీఐ పార్టీని బలోపేతం చేసి పేదల,గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు.పార్టీని మరింత పటిష్టం చేసి తనకు అప్పగించిన పదవికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని పేర్కొన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు ఎదుర్కుంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు మైసాక్షి. వెంకటా చారి,అయితా. సురేష్ బాబు, వరకా. శ్యామల, వరసా. పాపారావు, మడిపల్లి. రమణయ్య, సోడే. నగేష్,ఎకో. సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదర్శిని కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దిపాటి





ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: మండలం లోని ద్వారక తిరుమల, తిమ్మాపురం, గొల్లగూడెం, తిరుమల పాలెం పంచాయతీలలో గ్రామదర్శిని కార్యక్రమం లో ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు పాల్గొని నేరుగా ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి, గ్రామల అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాల గురించి ప్రధానంగా చర్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించారు. గ్రామ కార్యదర్శి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు జరగాల్సిన పనులు ప్రజలకు వివరించారు.ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన సొంత ఖర్చులతో బహూకరించిన కూలర్ 12 బెడ్లను పరిశీలించారు.అనంతరం గర్భిణీలకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, గ్రామం టిడిపి ప్రెసిడెంట్ పాకనాటి శేషు, గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత, మొగతాడకల శ్రీనివాస్, లక్ష్మీ రమణి, ఓం ప్రకాష్, దేవరపల్లి వీరస్వామి చౌదరి, మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, పాకలపాటి గాంధీ,ఏపూరి దాలయ్య, పోలిన శ్రీనివాస, మద్రాస్ రాము,దాకారపు నరసింహమూర్తి,కోట అంజిబాబు,చిగురుపల్లి శామ్యూల్,మట్టపర్తి రూపేష్ కుమార్,బోట్ల సాయి, ఏపూరి కిషోర్, మండల స్థాయి అధికారులు,ఎస్సై సుధీర్,స్థానిక సచివాలయ సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# థింక్ ఇండియాతో ఏపీ నిట్ అవగాహన ఒప్పందం



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) బెంగళూరుకు చెందిన థింక్ ఇండియా సంస్థతో అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యూ) చేసుకుందనీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు, థింక్ ఇండియా ఏపీ రాష్ట్ర కన్వీనర్ బి.చంద్రశేఖర్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి ఒకరికొకరు మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఆచార్యులు రమణారావు మాట్లాడుతూ భారతదేశంలోనే ప్రముఖ విద్యా సంస్థలైన ఐఐఎస్సీ, ఐఐఎం బెంగళూరు, నింహన్స్, ఎన్ఎల్ఎస్ఐయూ వంటి విద్యా సంస్థలకు చెందిన పలువురు విద్యార్థులు ఈ థింక్ ఇండియా సంస్థను 2006లో ప్రారంభించారన్నారు. వారి సూచనలు, సలహాలు నిట్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతా యని చెప్పారు. ఒకరి ఆలోచనలను ఒకరు పంచుకోవటంతో పాటు ఇంటర్న్ షిప్ చేసుకునే వెసులుబాటు కూడా ఉందన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళికలు సిద్ధం చేయడం, పర్యావరణ, సాంస్కృతిక భద్రత అంశాల్లో చైతన్యం తీసుకురావటం, భారతీయ విలువల ప్రోత్సాహం, రాష్ట్ర ఐక్యత, సామాజిక సమతుల్యతను పెంపొందించడం, జాతీయ సమస్యలపై చర్చలు, పరిష్కారాలు వంటి విషయాలపై ఇరువురు చర్చించుకోవడానికి ఈ అవగాహన ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ ప్రొఫెసర్, డాక్టర్ రవికిరణ్ శాస్త్రి, అసోసియేట్ డీన్ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, థింక్ ఇండియా సంస్థ రాష్ట్ర కో కన్వీనర్ ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక కొరత లేకుండా స్టాక్ పాయింట్లకు తరలించాలి



– అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం

భీమవరం,మేజర్ న్యూస్ : శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా ఇసుక కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇసుక రీచ్ లు అందుబాటులో లేనందున వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి కొరత లేకుండా ఇసుకను సరఫరా చేసేందుకు ప్రభుత్వం తూర్పుగోదావరి జిల్లా పెండ్యాల లో ఓపెన్ ఇసుక రీచ్ ను జిల్లాకు ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని అన్నారు. పెండ్యాల రీచ్ నుండి జిల్లాలోని భీమవరం, ఆచంట, నరసాపురం, పాలకొల్లు, తణుకు, ఉండి తాడేపల్లిగూడెంల లోని స్టాక్ పాయింట్లకు ఇసుక రవాణా చేయుటకు వాహనములకు కిలో మీటకు ఒక టన్నుకు రవాణా చార్జీ నిర్ణయం పై సంబంధిత అధికారులతో చర్చించారు. ఇసుక రవాణా కు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధను చూపాలన్నారు. పెనుగొండ మండల సిద్ధాంతం వద్ద కొత్త ఎం డి ఎల్ స్టాక్ పాయింట్ ఏర్పాటుపై సాధ్య సాధ్యాల పరిశీలించాలని పెనుగొండ తాహసిల్దార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి బి.రవికాంత్, ఆర్డీవో డి.ఉమా మహేశ్వరరావు, గ్రామ, వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, పెనుగొండ తహసిల్దార్ జి.అనిత కుమారి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ తక్షణమే పాలి




– నక్సలైట్ల పేరుతో అమాయక గిరిజనులపై మారణకాండ ఆపాలి
– మావోయిస్టులతో చర్చలు జరపాలి
: కలెక్టరేట్ ఎదుట అఖిల పక్ష నేతల ధర్నా

ఏలూరు,మేజర్ న్యూస్ : ఆపరేషన్ కగార్ ఆపాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాల అఖిలపక్షం ఆధ్వర్యంలో పాల్గొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ నక్సలైట్ల రహిత భారతదేశాన్ని 2026 నాటికి దేశ ప్రజలకు చూపిస్తామని చెబుతూ అడవి మీద ఆధారపడి జీవిస్తూ,అక్షర జ్ఞానం లేని అమాయకులైన గిరిజనులను అడవి నుండి దూరంగా తరలించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ మావోయిస్టులు కేంద్రంతో చర్చలకు సిద్ధమని బహిరంగంగా తెలియజేస్తున్న వారితో చర్చించకుండా వారిని చంపడం మానవ హక్కుల ఉల్లంఘన చేసినట్లేనని అన్నారు.రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన హక్కులను కాలరాస్తూ, గిరిజన చట్టాలను పాటించకుండా కేంద్ర ప్రభుత్వం కగార్ ఆపరేషన్ పేరిట గిరిజనులపై మారణకాండ చేయడం ఆపాలని పేర్కొన్నారు. కాంగ్రెసు పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందని తెలిపారు. సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్,ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఏలూరు నగర కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మందా క్రాంతి కుమార్, మెకానికల్ సంఘం కోశాధికారి కాటూరి శ్రీధర్ ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు కురెళ్ల వరప్రసాద్, సిపిఎం అరుణతార నాగేశ్వర రావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యులు మావూరి విజయ, తంగెళ్ళ మూడి శాఖ కార్యదర్శి ఎ.ఏ.హకీమ్,29వ డివిజన్ కార్యదర్శి గొర్లి స్వాతి,16వ డివిజన్ కార్యదర్శి కొల్లూరి సుధారాణి,లక్ష్మీ, భవాని, కొండేటి మేరి,ఖండ్రిక గూడెం కార్యదర్శి బాలిన కృష్ణ ప్రసాద్, కొండేటి రాంబాబు,లైసెన్స్ పోర్టర్స్ యూనియన్ అధ్యక్షులు తమ్మిశెట్టి రమణయ్య దాసిపల్లి ఆదినారాయణ, వేముల వెంకటేష్, సరస్వతి,పాల రామకృష్ణ, బేతా శంకర్, కాంగ్రెస్ నాయకులు కాటా మూర్తి,దండు బోయిన చంద్రశేఖర్,సేవాదళ్ సుబ్బారావు, ప్రసాద్, గ్రంధి కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామల్లో ఉపాధి హామి పథకంలో యోగాంధ్ర



ఇరగవరం,మేజర్ న్యూస్ : ఉపాధిహామి పథకంలో ప్రవేశపెట్టిన యోగాంధ్ర కార్యక్రమం అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. శ్రీనివాస్ చెప్పారు. మండలంలో మే నెలలో రోజుకు 3100 మంది కూలీలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఉన్నంతాధికారుల ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు ఆయన చెప్పారు. నర్సాపురం, ప్రధాన కాలువలో పూడికతీత పనులు జరుగుతున్నట్లు చెప్పారు. ఈ పనులు రాపాక, తూర్పు విప్పారు, ఏలేటిపాడు గ్రామాల్లో జరుగుతున్నట్లు చెప్పారు. మిగిలిన గ్రామాల్లో పంట కాలువలు, చిన్నకాలువలు పూడికతీత పనులు జరుగుతున్నట్లు చెప్పారు. దింతో మండలంలో 3022 మంది ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఇప్పటివరకు చేసిన ఉపాధి పనులకు సంబంధించి వేతనాలు చెల్లించినట్లు చెప్పారు. ఉపాధి కూలీలు అధికసంఖ్యలో పనులకు హాజరు కావాలని కోరారు.

## ముంపును తట్టుకునే వరి సాగు చేయాలి : ఏడి అనిల్ కుమారి



నరసాపురం,మేజర్‌న్యూస్ : రాబోవు సార్వా సీజన్లో ముంపును తట్టుకునే వరి రకాలను రైతులు ఎంపిక చేసుకుని సాగుచేయాలని వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఈ అనిల్ కుమారి అన్నారు. శుక్రవారం వ్యవసాయశాఖ కార్యాలయంలో సబ్ డివిజన్ నందుగల విత్తన వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేశారు. రాబోవు ఖరీఫ్ సీజన్ కు గాను ఈ క్రింది తెలుపబడిన విత్తనాలను సాగు చేయాలన్నారు. యంటీయు 1232, యంటీ యు 1140, పి యల్ ఏ 1100 ముంపును తట్టుకునే రకాలని 140 రోజుల కాల పరిమితి గల రకాలు మన ప్రాంతానికి అనుకూలముగా ఉంటాయన్నారు.యం టీ యు 1061 , యం టీ యు 1064 ,యం టీ యు 1318, యం టీ యు 1172, రకాలు కూడా సాగు చేయవచ్చు కానీ కాలపరిమితి ఎక్కువగా ఉంటుందన్నారు.చౌడును తట్టుకొని రకాలు యం సి యం -103 ఈ రకం 140 రోజుల పంట కాలం కలిగిన రకం సూపర్ ఫైన్ రకం కూడా మన ప్రాంతానికి అనుకూలమైనది కావున రైతులకు పైనతెలిపిన రకాలను అందుబాటులో ఉంచవలసిందిగా విత్తన డీలర్లను ఆమె కోరారు. కావున రైతులు వేరే కొత్త రకాలు ఇంకా విడుదల కానీ రకాలు వేయరాదని, విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు బిల్లు తప్పనిసరిగా తీసుకోవలన్నారు.

## అహల్యాబాయ్ హెూల్కర్‌కు ఘన నివాళులు



పాలకొల్లు,మేజర్ న్యూస్ : బి.జె.పి పట్టణ అధ్యక్షుడు కొల్లి కొండ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ప వి త్ర మ హా ర్తి అ హా ల్యా బా య్ హెూల్కర్ 300వ జయంతి సమావేశంలో.ముఖ్య వక్తగా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు తోట గంగరాజు ఆమె జీవిత విశేషాలు, అందించిన సుపారి పాలన, ధర్మ పరిరక్షణ , ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న అభివృద్ధితోపాటు సాంస్కృతిక చైతన్య పునరుద్ధరణ కోసం చేస్తున్న కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కన్వీనర్ యర్రంశెట్టి పద్మారావు, రాష్ట్ర నాయకులు ఉన్నమట్ల కపర్ది, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అల్లూరి పద్మ వర్మ ,సీనియర్ నాయకులు జక్కంపూడి కుమార్, చెరుకూరి శ్రీనివాస్ రావు, మల్లావోలు సురేష్, బేతిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి,కీర్తి చందు రాయుడు, నాలంబాబి, బోడ కనకరాజు,బోడ సచ్చిదిత్, ఉమా, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు,

# అవినీతి,అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

– కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తే సహించేది లేదు
– సొంత పార్టీ వారైనా సస్పెన్షన్ వేటు తప్పదు
: ఎమ్మెల్యే బాలరాజు



టి.నర్సాపురం,మేజర్ న్యూస్ : పోలవరం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే ఏనాయకుడినైనా సహించేది లేదని, చివరకు సొంత జనసేన పార్టీ వారైనా సస్పెన్షన్ వేటు తప్పదని శాసనసభ్యులు చిర్రి బాలరాజు హెచ్చరించారు. ఆయన శుక్రవారం 'మేజర్ న్యూస్' ప్రతినిధితో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోనూ ఎవరైనా తప్పు చేస్తే చర్యలు తీసుకుంటానికి వెనకాడ బోమన్నారు. నా పేరు చెప్పి అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఆఖరికి ప్రభుత్వ ఉద్యోగులను కూడా వదలకుండా బెదిరిస్తున్నట్టు సమాచారం తెలిసిందని, అటువంటి నాయకుల పై త్వరలో చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారని, ఏజెన్సీలో గిరిజనుల, గిరిజనేతరుల సమస్యల పరిష్కారానికి చిత్త శుద్ధితో వారి సహకారంతో పనిచేస్తున్నానని ఒక ప్రశ్నకు సమాధానంగా ఎమ్మెల్యే వివరించారు. ఎవరికైనా సమస్యలు ఉంటే నేరుగా నా దగ్గరకు వచ్చి తెలియజేయ వచ్చని, మధ్యవర్తులను నమ్మవద్దని బాలరాజు పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పథకం అమలులో ప్రభుత్వాలు విఫలం



టి.నరసాపురం,మేజర్ న్యూస్ : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పొందు పరచిన అంశాలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయనివ్యవసాయకార్మిక సంఘం (బికెఎంయు) టి.నరసాపురం మండల కార్యదర్శి తాడిగడప జయరాజు విమర్శించారు. టి.నరసాపురం పంచాయతీలోని కృష్ణా పురం గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీల సమస్యలను శుక్రవారం అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకంకు నిధులు తగ్గించి పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి ఉపాధి కార్మికుడికి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి,రోజుకి రూ.700 కనీస కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎండలో పనిచేస్తున్న కార్మికులకు టెంట్లు ఏర్పాటు చేసి,త్రాగునీరు, మజ్జిగ తో పాటు మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలి అన్నారు. జాబ్ కార్డు కలిగి వుండిఉపాధికల్పించనికూలీలకు సంవత్సరానికి 12వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## పెంచిన ఆస్తి పన్నును ఉపసంహరించు కోవాలి

ఏలూరు,మేజర్‌న్యూస్ : రాష్ట్ర కూటమి ప్రభుత్వం పెంచిన ఆస్తిపన్ను ఉపసమరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ తరపున జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం మున్సిపాలిటీలలో ఆస్తి పన్నును 20శాతం పెంచాలని నిర్ణయించి ఆ మేరకు కొలతలు వేసే సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. గతంలో ఇంటి అద్దెల ఆధారంగా పన్నులు వేస్తే నేడు భూమితో కలుపుకొని ఆస్తి విలువను అంచనా వేసి దాని ఆధారంగా ఆస్తిపన్ను నిర్ణయించే పద్ధతికి ప్రభుత్వాలు వచ్చాయని తెలిపారు. ఈ నిర్ణయాన్ని ప్రజలతో పాటు ఆనాడు ప్రతిపక్ష స్థానంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా వ్యతిరేకించి ఆందోళనలు చేసిందని గుర్తు చేశారు. 2024 ఎన్నికల్లో ఆస్తి పన్ను పెంచబోమని హామీ ఇచ్చి ఏరు దాటడానికి తెప్పను ఉపయోగించి దాటిన తరువాత తగలబెట్టినట్లుగా గెలిచిన తర్వాత కూటమి ప్రభుత్వం హామీని తుంగలో తొక్కిందన్నారు. వైసిపి కొనసాగించినట్లుగానే 15శాతం పన్నులను కూటమి ప్రభుత్వం దాదాపుగా 320 కోట్లు పన్నుల భారం ఆస్తి విలువ ఆధారంగా అదనంగా 784 కోట్లు 20 శాతానికి పెంచుతుందన్నారు. ఈ నిర్ణయంతో ఏలూరు జిల్లాలో దాదాపుగా ఏలూరు కార్పొరేషన్ పరిధిలో 7.72 కోట్లు, నూజివీడు మున్సిపాలిటీ పరిధిలో 1.40 కోట్లు, జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధిలో 1.56 కోట్లు, చింతలపూడి మున్సిపాలిటీ పరిధిలో 32 లక్షలు జిల్లా మొత్తంగా 11 కోట్ల భారం ప్రజలపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ కలిసి వచ్చే వారందరినీ కలుపుకొని ప్రజలతో ఈ పెంచిన ఆస్తి పన్నుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# యోగ రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి



– జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం,మేజర్ న్యూస్ : శుక్రవారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుంచి యోగా రిజిస్ట్రేషన్స్, మాస్టర్ ట్రైనర్స్, ట్రైనర్స్ మ్యాపింగ్, యోగా పోటీలు, తదితర అంశాలపై జిల్లాలోని ఆర్డీవోలు, జిల్లా అధికారులు, తాహసీల్దార్లు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత శాఖల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ జూన్ 21వ తేదీ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున ప్రజలను సన్నద్ధం చేయాలన్నారు. జిల్లాకు10 లక్షల రిజిస్ట్రేషన్స్ లక్ష్యంకాగా నేటి వరకు 5,12,403 రిజిస్ట్రేషన్స్ మాత్రమే పూర్తిచేయడం జరిగిందన్నారు. కొన్ని మండలాలు రిజిస్ట్రేషన్ లో బాగా వెనుకబడి ఉన్నాయని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో రిజిస్ట్రేషన్స్ వేగవంతం చేసి టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఫోటోలు లాగిన్‌లో అప్డేట్ చేసి,సోషల్ మీడియాలో పెట్టాలని సూచించారు. యోగ కార్యక్రమంలో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్రంలో మొదటి వరసలో ఉండే విధంగా అధికారులందరు సమిష్టిగా కృషిచేసి విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అన్నారు.గూగుల్ మీట్‌లో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా టూరిజం శాఖ అధికారి ఏవి అప్పారావు,జిల్లా ఆయుష్ అధికారి హరి శ్రీనివాసరావు,యోగకోఆర్డినేటర్ డాక్టర్ శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆప్కాబ్ చైర్మన్ 'గన్ని' తో డీసీసీబీ సీఇఓ,డిసిఓ భేటీ



భీమడోలు,మేజర్‌న్యూస్ :ఏలూరు డీసీసీబీ సీఈఓ పి.సింహాచలం డిసిఓ అరిమిల్లి శ్రీనివాస్‌శుక్రవారం ఆప్కాబ్ చైర్మన్‌గా నియమితులైన జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులుని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏలూరు డిసిసిబి చైర్మన్‌గాను, ఆప్కాబ్ చైర్మన్‌గాను నియమించిన 349,350 జీఓ కాపీలు అందజేశారు.

## ప్రముఖ సినీ దర్శకుడు దాసరికి ఘన నివాళులు



పాలకొల్లు, మేజర్ న్యూస్ : తెలుగు సినీ పరిశ్రమలో దర్శకుడిగా అత్యధిక సినిమాలు తీసి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సృష్టించి తద్వారా పట్టణ కీర్తిని ప్రపంచ నలుమూలలా వ్యాపింపజేసిన పాలకొల్లు ముద్దుబిడ్డ మన దాసరి నారాయణరావు అని విగ్రహ నిర్మాణ కమిటీ ప్రధాన సలహాదారులు వంగా నరసింహారావు అన్నారు.శుక్రవారం దాసరి కాంస్య విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో దాసరి 8 వ వర్ధంతి సందర్భంగా స్థానిక కెనాల్ రోడ్ లో ఉన్న కీ.శే.దాసరి కాంస్య విగ్రహానికి తొలుత పూలమాలతో..ప్రధాన కార్యదర్శి మేడికొండ శ్రీనివాసరావు చౌదరి,రసధుని అధ్యక్షులు కొట్టి భాస్కరరావు, నటీనట సంక్షేమ సమాఖ్య కార్యనిర్వాహక అధ్యక్షుడు గుడాల హరిబాబు ఘన నివాళులు సమర్పించారు. దాసరి కాంస్య విగ్రహ నిర్మాణ కమిటీ కార్యదర్శి, శ్రీ కృష్ణదేవరాయ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్రం శెట్టి వెంకటరత్నం మాట్లాడుతూ దానికి దాసరి నారాయణరావు ట్రిఫ్జి,డిఎన్ఆర్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల వంటివి నెలకొల్పడం వల్ల పాలకొల్లు పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనఅన్నారు,ఈకార్యక్రమంలో పి.టి.వెంకటేశ్వర రావు, గంధంశ్రీనివాస్, పుత్సల నాగలింగేశ్వరరావు, జక్కంపూడి మదన్, కానూరి జిబాబు, జివిఎస్ఎన్ మూర్తి, ఇనుకొండ శేషాద్రి,రాయిసూరిబాబు,గుండుమోగుల వీరాస్వామి, చుండూరి రంగయ్య నాయుడు,శివాలరామారావు,ముచ్చర్ల సత్యనారాయణ, యాతం రమేష్,మండేల ఫణి, జివిఎస్ రవి, గంధం యేసుపాదం, కోలాటిపెద్దిరాజు,యర్రంశెట్టి రతన్ జీ, సుంకర గణేష్,మండేలపెద్ద,కొల్లాబత్తులసూర్యకుమార్,కోరాడ సూరి బాబు, ఆకుల ప్రకాష్, డివిఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రమంత్రి వర్మ సహకారం

## - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ వెల్లడి




**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో కూటమి ముఖ్య నేతలు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ సహకరించారని ఫలితంగా 300 కోట్ల రూపాయలు విలువైన రైల్వే అభివృద్ధి పనులు చేయబోతున్నామని తెలియజేశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ పరిధిలో రైల్వే గేట్లు అభివృద్ధి చేస్తాం. సుమారు 300 కోట్ల రూపాయల రైల్వే అభివృద్ధి పనులకు అనుమతులు తెచ్చుకున్నాం అని బొలిశెట్టి తెలియజేశారు. ఇప్పటికే 200 కోట్ల పనులకు టెండర్లు పిలవగా,110 కోట్లతో జువ్వలపాలెం వద్ద మూడోవ బ్రిడ్జి నిర్మిస్తున్నాం. జువ్వలపాలెం,నవాబుపాలెం,ఆరేళ్ల వద్ద గేట్ నెంబర్ 374, 378, 379 పనులు ప్రారంభిస్తామని అన్నారు. అమృత్ పథకంలో భాగంగా 23 కోట్లతో తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ అభివృధి, 8కోట్లు తో గూడ్స్ షెడ్ల అభివృద్ధి చేస్తామని అన్నారు. వైసీపీ నాయకులు చంద్రబాబు పై చేసే ఆరోపణలు ఖండిస్తున్నా అని, వైసీపీ నాయకులు రౌడీజం చేస్తాం అంటున్నారు అదేమేము చేస్తే ఎలా ఉంటాదో ఆలోచించుకోండి. కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. ఇప్పుడు నడుస్తుంది రెడ్ బుక్ రాజ్యాంగం కాదు మీరు చేసిన పనికి శిక్ష అని తెలుసుకోవాలన్నారు. ఏపీ భవన నిర్మాణ,ఇతర నిర్మాణల కార్మికుల సంక్షేమ బోర్డ్ చైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ మహానాడు అద్భుతంగా జరిగిందని, కూటమి నేతృత్వంలో ఒక మహాసభ జరుగునుందని తెలియజేశారు.బిజెపి ఇంచార్జి ఈతకోట తాతాజీ మాట్లాడుతూ మోడీ నిద్రితంగా జరిగిన ఆపరేషన్ సింధుర్ అద్భుత ఫలితాలుఇచ్చిందని తెలియజేశారు.కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** 16వ రోజు రిలే నిరాహార దీక్షను కోట రామచంద్రపురం, సర్పంచ్ ఉయికె బుజ్జి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉయికే బుజ్జి మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాలను స్థానిక గిరిజన అభ్యర్థులతో భర్తీ చేస్తానని ప్రకటించి ప్రభుత్వం మెగా డీఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసిందనీ ఏజెన్సీ లో ప్రత్యేక డీఎస్సీ ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గిరిజన నిరుద్యోగులకు తీవ్రమైననష్టంకలుగుతుందని తెలియజేశారు .16ఈ రిలే నిరాహార దీక్షకు న్యాయవాది భాషా శ్యామ్, బుట్టాయి గూడెం మండల జడ్పిటిసి పోడియం రామ తులసి సంఘీభావం తెలియజేశారు. రామ తులసి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు గిరిజనులకు ప్రత్యేక డీఎస్సీని ఏర్పాటు చేసి స్థానిక గిరిజనతో పోస్టులను భర్తీ చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ దీక్షకుఅచ్చయ్యపాలెంసర్పంచ్‌కుంజా వెంకటేశ్వరరావు ,పట్ల రమేష్ కుమార్ రెడ్డి ఆదివాసి రెడ్ల సంఘం జిల్లా అధ్యక్షులు సర్పంచ్ ఉయికే బుజ్జి, ప్రతాప్ రెడ్డి,పి రాజు,వరుణ్ తేజ్ మొదలగు వారు ఈ దీక్షలో సంఘీభావం లో పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన జాబ్ మేళా



## - మంత్రి పార్థసారథి సహకారంతో 170 మందికి ఉద్యోగాలు



**నూజివీడు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది. ఈ జాబ్ మేళాకు రాష్ట్రంలో 13 ప్రముఖ కంపెనీ ప్రతినిధులు హాజరు కాగా 600 మంది యువతీ, యువకులు హాజరయ్యారని, ముందుగా రిజిస్ట్రేషను కార్యక్రమాలు,ఇంటర్వ్యూలు, తర్వాత సర్టిఫికెట్లు పరిశీలన చేశామని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి యన్.జితేంద్రబాబు తెలిపారు.

అందులో వివిధ కంపెనీల ద్వారా 170 మంది అర్హత సాధించారన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్లేస్మెంటు అధికారి కె.ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కో-ఆర్డినేటర్లు వి.రవిశ్యామ్, ఆర్.ఫణికుమార్,యస్.సునీల్ కుమార్,కె.రాంబాబు, వి.కిషోర్, డి.రామకృష్ణ నాయుడు,వివిధ కంపెనీల ప్రతినిధులు, వారి టెక్నికల్ బృందం,ప్రజా ప్రతినిధులు, నిరుద్యోగ యువత వారి కుటుంబ సభ్యులు,కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి



**పెంటపాడు, మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం బి కొండేపాడు కోరుమిల్లి గ్రామాలలో ఉపాధి కూలీల వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని వ్యవసాయ కూలీలు నిరసన తెలియజేశారు. 8వారాల పాటు తమకు రావలసిన జీతాలు ఇవ్వకపోవడంతో వ్యవసాయ కార్మిక సంఘాల సహకారంతో నిరసన తెలియజేస్తూ నినాదాలు చేశారు. సోమరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులను చట్టాలను నీరు కార్చే విధంగా ప్రయత్నిస్తుందని ఆరోపించారు. రైతు సంఘం జిల్లా నాయకులు చిర్ల పుల్లారెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో ఉన్న అంబానీ ఆదాని లాంటి కోటీశ్వరులకి లక్షల కోట్లు అప్పులు రద్దు చేస్తుంది,ఉపాధి హామీకి నిధులు కేటాయింపునకు మాత్రం కేంద్ర ప్రభుత్వానికి చేతులు రావడంలేదని ఆరోపించారు. వేతనాల బకాయిలు ఉంటే కూలీలు ఏం తిని బ్రతుకుతారని ప్రశ్నించారు. తక్షణమే వేతన బకాయిలన్నీ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొడమంచిలి వీరవేణి, అత్తి కృపావతి, ఎస్ సుధారత్నం, పిల్లి శిరోమణి, పద్యాలు రామకృష్ణ, వానపల్లి వెంకటస్వామి, మర్రి సూర్యనారాయణ గుమ్మల్ల ప్రసాదు తిరుమల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కిషోర బాలికలకు పొదుపుపై అవగాహన



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని జికొత్తపల్లి సెక్టార్ దొరసానిపాడు గ్రామంలో కిషోర్ వికాసం 2.0 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం కిషోర్ బాలికలకు ఆర్థిక అంశాల నిర్వహణ,పొదుపు పై అవగాహన కల్పించడం జరిగింది. సూపర్వైజర్ లక్ష్మి రాజ్యం మాట్లాడుతూ పిల్లలకు పొదుపు గురించి పలు విషయాలను తెలియచేశారు.అనంతరం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21 జరగబోతున్న యోగా దినోత్సవం పురస్కరించుకుని కిషోర్ బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది.యోగ చేయడం ద్వారా మానసికంగా అలాగే శారీరకంగా ప్రశాంతత లభిస్తుందని మహిళా సంరక్షణ కార్యదర్శి టీ కమల పేర్కొన్నారు. అనంతరం బాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.బాలికలకు వివిధ రకాల ఆసనాలు నేర్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ హెల్పర్ ,వర్కర్ పాల్గొన్నారు.

# 152 కాంట్రాక్టు క్యారేజ్ బస్సులపై కేసులు - రూ.5లక్షలు అపరాధ రుసుం




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా కమిషనరు ఆదేశాల మేర ప్రతి వారం కాంట్రాక్టు క్యారేజ్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని,దీనిలో భాగంగా గురువారం రాత్రినుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు కలపర్రు టోల్గేట్ వద్ద వాహన తనిఖీ అధికారులు కాంట్రాక్టు క్యారేజ్ బస్సులపై నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 152 కేసులు నమోదు చేసి రూ.5,01,500 అపరాధ రుసుము,పన్ను విధించినట్లు జిల్లా రవాణా అధికారి షేక్ కరీమ్ తెలిపారు. ఏలూరు జిల్లాలోని వాహన తనిఖీ అధికారులను బృందాలుగా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.

విశాఖపట్నం నుంచి విజయవాడ మరియు విజయవాడ నుంచి విశాఖపట్నం మధ్య తిరిగే కాంట్రాక్టు క్యారేజ్ బస్సులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి పర్మిట్ నిబంధనలను ఉల్లంఘించిన బస్సులపై కేసులు నమోదు చేశామన్నారు.ఈ ప్రత్యేక తనిఖీల్లో ఏలూరు,జంగారెడ్డిగూడెం ఆర్టీవోలు కె.ఎస్.ఎం.ఎన్ .కృష్ణారావు ఎండి.మదని, వాహన తనిఖీ అధికారులు ఎస్.రంగనాయకులు, జి.ప్రసాదరావు, జి.స్వామి, వై.సురేష్ బాబు,కళ్యాణి, కృష్ణవేణి, పి.నరేంద్ర బాబు, అన్నపూర్ణ, డి.ప్రజ్ఞ పాల్గొన్నారు.

# ఆరోగ్య,ఆనంద స్వర్ణాంధ్రే లక్ష్యం

## యోగా రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆరోగ్య, ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆంక్షలకు అనుగుణంగా మే 21న ప్రతిష్టాత్మకంగా ప్రారంబించిన యోగాంధ్ర కార్యక్రమం జిల్లాలో ముందుకెళుతుంది. జిల్లా వ్యాప్తంగా ఇందుకు సంబంధించిన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రణాళిక ప్రకారం జిల్లాలో దాదాపు 8 లక్షల మందికి యోగాను చేరువ చేసేందుకు కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే 4.18 లక్షల మంది తమపేర్లు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఇప్పటికే యోగాభ్యాసకులకు శిక్షణ అందించేందుకు 6.226 మంది శిక్షకులు నమోదైయున్నారన్నారు. మండల స్థాయిలో గ్రామ, వార్డు, సచివాలయాల పరిధిలో కనీసం 50 మందికి యోగాను చేరువచేసేందుకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టబడుతుంది. ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన సమాజ నిర్మాణ లక్ష్యంగా అంతర్జాతీయ యోగాదినోత్సవం జూన్ 21 వరకు జిల్లాలోని ప్రతి గ్రామ, పట్టణాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అదే విధంగా జిల్లాస్థాయి వరకు యోగా సంబంధిత వివిధ స్థాయిల్లో వివిధ పోటీలను నిర్వహించడం జరుగుతుంది. జిల్లాస్థాయిలో ఉత్తమంగా నిలిచిన వారిని రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుందన్నారు.

# 1 నుండి అన్ని రేషన్ దుకాణాల్లో నిత్యవసర సరుకులు పంపిణీ

**– జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి టి.రాహుల్ కుమార్ రెడ్డి జూన్ 1 నుండి రేషన్ దుకాణం ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ పై పౌరసరఫరాల అధికారులు, ఆర్డీవోలు, తహసిల్దార్లు సివిఎస్ డిటిలతో శుక్రవారం గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు జూన్ ఒకటో తేదీ నుండి అన్ని రేషన్ దుకాణాలు ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి జిల్లాలోని 1,052 రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీకి తీసుకోవలసిన చర్యలు పై సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలను జారీ చేశారు. కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయుటకు ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ దుకాణాలు తెరిచి ఉంచాలని అన్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12. గంటల వరకు,సాయంత్రం 4 గంటల నుంచి రా. 8గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచి ఉంచాలన్నారు. జూన్ 1వ తేదీన ప్రజాప్రతినిధులతో రేషన్ షాపులు వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ ప్రారంభించాలని సూచించారు. దివ్యాంగులు, దీర్ఘకాలిక అస్వస్థత, 65 సంవత్సరాల పైబడి ఉన్న వృద్ధులకు రేషన్ సరుకులను వారి ఇంటి వద్దనే సంబంధిత డీలర్ ద్వారా ప్రతి నెల 1వ తేదీ నుండి 5వ తేదీ లోపు అందేలా పర్యవేక్షించాలన్నారు. 65 ఏళ్లు పైబడి ఉన్న వృద్ధుల లిస్టును రేషన్ షాపుల వారీగా సంబంధిత తహాసిల్దారులు ఈపిడిఎస్ లాగిన్ నందు ఉన్న వాటిని అందరూ రేషన్ డీలర్లకు పంపాలని ఆదేశించారు. డీలర్లు కానీ, కార్డుదారులు కానీ వారి స్వలాభం కొరకు బహిరంగ మార్కెట్లో నిత్యవసర సరుకులు అమ్మరాదన్నారు. నిత్యవసర సరుకులు పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరిగిన సంబంధిత వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మహోన్నతులను స్మరించుకోవడం బిజెపికే సాధ్యం

**– జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి**



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధార్మిక హిందూ పరిరక్షణ యోధురాలు అహల్య బాయ్ హోల్కర్ 300 వ జయంతి వేడుక శుక్రవారం పట్టణ అధ్యక్షులు రావూరి ప్రసాద్ అధ్యక్షుతన స్థానిక అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షురాలు అయనం పూడి శ్రీదేవి పాల్గొని మహోన్నత్తు లను స్మరించు కోవడం భారతీయ జనతా పార్టీ లోనే కొనసాగుతున్నది అని అన్నారు. ముఖ్య వక్త గా కృష్ణ జిల్లా ఇంచార్జ్ ఉండమట్ల కపర్ది పాల్గొని అహల్య బాయ్ జననం వారి సుపరిపాలన యుద్ధ చాణక్యత దార్మిక పరిరక్షణ కు ఆమె చేసిన సేవలు గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో నర్సాపురం మండల అధ్యక్షులు మెరుగుమువ్వల దిలీప్,జిల్లా కార్యదర్శి గునుశెట్టి శ్రీనివాస్, రైల్వే బోర్డు మెంబెర్ నడిపూడి పండు,బిసి రాష్ట్ర నాయకులు వనమాల శ్రీనివాస్, కొపర్తి నరేంద్ర, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ ఎనుమల సతీష్,దాసరి బాబీ,కొపర్తి వెంకటరత్నం, గన్నాబత్తుల సత్యవతి, సంఘాని వెంకటేశ్వర రావు, నాగ శంకరం,మారుబోయి రామాంజనేయులు, వాకా వరలక్ష్మి,పిట్టా శోభరాణి, జడ్డు లక్ష్మి ,శివ లక్ష్మి నారాయణ, జోస్యుల విశ్వ ప్రతాప్, గుడాల ఈశ్వర్, పార్టీ నాయకుల కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ట్రైనర్ల శిక్షణా కార్యక్రమాలు వేగవంతం చేయాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో యోగాంధ్ర మాస్టర్ ట్రైనర్ల ద్వారా ట్రైనర్ల శిక్షణా కార్యక్రమాలను వేగవంతం చేయాలనీ జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం యోగాంధ్ర కార్యక్రమంలో ట్రైనర్ల శిక్షణ కార్యక్రమాలపై అధికారులతో జేసీ సమీక్షించారు. ఈసందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ యోగాభ్యాసనలో ప్రజలకు ట్రైనర్ల ద్వారా శిక్షణ ఇచ్చేందుకు మాస్టర్ ట్రైనర్లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మాస్టర్ ట్రైనర్ల ద్వారా 5445 మంది ట్రైనర్లకు శిక్షణ అందించడం లక్ష్యం కాగా ఇంతవరకు 2884 మంది ట్రైనర్లు శిక్షణ పొందారని, మిగిలిన వారికి కూడా వెంటనే శిక్షణ అందించి, మండల, గ్రామ స్థాయిలో ప్రజలు యోగా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జెడ్పి సీఈఓ కె.భీమేశ్వరరావు, డిఆర్డిఏ పీడీ విజయరాజు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. .

# దేశ సమైక్యతను కోరుతూ సీపీఎం ర్యాలీ




**నరసాపురం,మేజర్‌న్యూస్ :** దేశ సమైక్యతను లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమైక్య యాత్ర పేరుతో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి శివాలయం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం జరిగినఈ కార్యక్రమం సందర్భంగా ఉగ్రవాదంమతోన్మాదం నశించాలి. దేశ సమైక్యత లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం ,అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దరాజు,పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ పెహల్గాం దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకుని శిక్షించాలన్నారు. ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న సైనిక అధికారి సోఫియా ఖురేషినీ ఉగ్రవాద సోదరీ అంటూ బిజెపి మతోన్మాద నాయకులు కించపరిచి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. సైనికుల త్యాగాలను రాజకీయాలకు వాడుకోవటం దేశానికి మంచిది కాదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్‌రావు, మండల కమిటీ సభ్యులు కవురు నరసింహస్వామి,పట్టణ కమిటీసభ్యులు బూడిద జోగేశ్వరరావు, నోముల కొండ,పొగాకు నారాయణరావు,పొన్నాడ మల్లేష్,తిరుమని సత్య నారాయణ,తాడినాగభూషణం,మల్లుగుంటబులుమస్తాన్ పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లో పేదలతో మాట్లాడిన కమిషనర్



**నరసాపురం,మేజర్ న్యూస్ :** అన్న క్యాంటీన్లో రూ.5 లకే అల్పాహారం అందించే విధానాన్ని మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య శుక్రవారం పరిశీలించారు. క్యాంటీన్‌లో ఆయన స్వయంగా అల్పాహారం తీనే పేదవారితో మాట్లాడి అల్పాహారం, భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు .అల్పాహారంలో గాని, భోజనంలో గాని ఏటువంటి నాణ్యత తగ్గిన స్వయంగా ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. అన్న క్యాంటీన్‌లో పనిచేస్తున్న సిబ్బందికి పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :**పట్టణ జనసేన పార్టీ కార్యాలయంలో "గ్రీవెన్స్ సెల్ శుక్రవారం నిర్వహించారు. ఈ వేదిక ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినడం, వాటికి పరిష్కార మార్గాలను సూచించడం లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ పొత్తూరి రామరాజు కలిసి హాజరై ప్రజల నుండి వచ్చిన వ్యక్తిగత,సామూహిక సమస్యలు ,అభ్యర్థనలు విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రథమ ప్రాధాన్యత అని, అన్ని అంశాలపై సంబంధిత శాఖలతో సంప్రదించి తగినచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ప్రజల సహకారంతో ఈ వేదిక ద్వారా సమస్యల పరిష్కారానికి మరింత వేగవంతమైన మార్గం సుసాధ్యం అవుతుందన్న నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించాలని నాయకులు తెలియజేశారు.

# కంప్యూటర్ సైన్స్ అండ్ ఎలక్ట్రానిక్ కోర్సులు ప్రారంభం

**– జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవిని కుసుమ**



**బుట్టాయగూడెం,మేజర్** న్యూస్: ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థుల కోసం కంప్యూటర్ సైన్స్ అండ్ ఎలక్ట్రానిక్ కోర్సులు ప్రారంబిస్తున్నామని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవిని కుసుమ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2025- 26 విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ వృత్తి విద్యా కోర్సుగా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కోర్సు ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. ఈ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులు ఎంసెట్ ద్వారా కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, ఐటీ తదితర ఇంజనీరింగ్ కోర్సులలో చేరవచ్చని పేర్కొన్నారు. అలాగే బీఎస్సీ కంప్యూటర్స్, డీఎస్సీ ఎలక్ట్రానిక్స్ మొదలైన ఉన్నత విద్యలను డిగ్రీ స్థాయిలో అభ్యసించవచ్చని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా జూనియర్ ప్రోగ్రామర్, కంప్యూటర్ ఆపరేటర్, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ మొదలగు ఉద్యోగాలను పొందే అవకాశం ఉందని చెప్పారు. కళాశాలలోఇప్పటికే కంప్యూటర్ సైన్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ లో అడ్మిషన్స్ జరుగుతున్నట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు ఈ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ఆదర్శ మహారాణి అహల్యా బాయి హెూల్కర్







## – బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి చౌదరి నివాళులు

**ఏలూరు,మేజర్‌న్యూస్** : పాలనా నైపుణ్యం, సేనా నాయకత్వంతోపాటు సనాతన ధర్మ వెలుగులను దేశమంతటా వ్యాపింపజేసిన ఆదర్శ మహారాణి అహల్యా బాయి హెూల్కర్ అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరిఅన్నారు.ఏలూరులోపవిత్రమూర్తి అహల్యబాయ్ హెూల్కర్ త్రిశతాబ్ది జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం టొబాకో మర్చంట్స్ కళ్యాణ మండపం లోని జూపల్లి సత్యనారాయణ హాలులో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి,ఆర్టీసీ జోనల్ చైర్మన్,ఏలూరు జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు తోపాటు పలువురునాయకులు,కార్యకర్తలు,సంఘం ప్రముఖులు హాజరైఅహల్యబాయ్ హెూల్కర్ సేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన గారపాటి చౌదరి మాట్లాడుతూ అహల్య భాయ్ జీవితం నుండి విలువలు, సాహసం, దూరదృష్టి, న్యాయభద్ధమైనపరిపాలన, సామాజిక సంస్కరణలు స్ఫూర్తిగా తీసుకోవాలి అన్నారు.మహ్మదీయుల కాలంలో కూల్చిన కాశీ,సోమనాథ్, ద్వారక, మధుర,రామేశ్వరం వంటి అనేక దేవాలయాలను ఆమె పునరుద్ధరించారని, నరేంద్ర మోదీ ప్రభుత్వం అహల్య భాయ్ హెూల్కర్ స్ఫూర్తితోనే నారీ శక్తి వందన్ పేరుతో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చట్టాన్ని చేశారన్నారు. సుమారు 30 సంవత్సరాల పాలనలో అహల్య బాయ్ రాజ్యాంలో ఎప్పుడూ కరువు కాటకాలు సంభవించలేదన్నారు. ఆమె పాలనలో ఇండోర్ ఒక సుసంపన్నమైన వ్యాపార సైనిక కేంద్రంగా రూపుదిద్దారన్నారు. ఆమె హిందూ దేవాలయాల జీర్ణోద్ధరణ, నూతన ఆలయాలు నిర్మాణం, ధర్మశాలలు, నదీ తీరాలలో భక్తుల కోసం ఘాట్ల నిర్మాణం ఇలా సనాతన ధర్మ వెలుగులను దేశమంతటా వ్యాపింపజేసిన రాజమాత దేవీ అహల్యబాయి హెూల్కర్ సేవలకు గుర్తింపుగా ఇండోర్ లోని విమానాశ్రయానికి దేవీ అహిల్యబాయ్ హెూల్కర్ విమానాశ్రయం గా నామకరణం చేశారన్నారు.ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు, జనసేన పార్టీ నాయకురాలు ఘంటసాల వెంకటలక్ష్మి, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్,బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ తదితరులు అహిల్యబాయ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాకర్ కృష్ణ, కట్నేని కృష్ణ ప్రసాద్, శరణాల మాలతీ రాణి, జిల్లా ప్రోగ్రాం కన్వీనర్ కన్వీనర్ కోటప్రోలు కృష్ణ, మహిళ జిల్లా అధ్యక్షురాలు అడపా శోభారాణి, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు సుభద్ర దేవి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కుసుమ కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నగరపాటి సత్యనారాయణ, నడపాన దాన భాస్కర్, దెందులూరు బీజేపీ కన్వీనర్ గుమ్మడి చైతన్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నడపాన వాణి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు అడపా సురేష్, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి భాను ప్రకాష్, బిజెపి సీనియర్ నాయకులు నాగం శివ, ఏలూరు అసెంబ్లీ కన్వీనర్ గాదె రాంబాబు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో వీర నారీ మణులు పాల్గొన్నారు.

# వివాహం చేసుకుంటానని మైనర్ బాలికను మోసం చేసిన యువకుడు

**పెదవేగి,మేజర్‌న్యూస్:** పేరుతో మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి మోసం చేసిన సంఘటన మండలంలో వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన వివరాలు పెదవేగి మండలం లోని బాపిరాజు గూడెం గ్రామానికి చెందిన మైనర్ బాలిక ఆటో డ్రైవర్ చేతిలో మోసపోయింది.శారీరకంగా వాడుకున్న ఆటో డ్రైవర్ కొద్దిరోజులుగా ముఖం చాటేశాడని తెలిసింది,మనస్తాపం చెందిన బాలిక గురువారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడింది. తల్లిదండ్రులు గమనించి సకాలంలో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి చికిత్స చేయిస్తున్నారు. పెదవేగి పోలీసులు ఎమ్మెల్సీ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న మైనర్ బాలిక, తండ్రి విలేకరులతో మాట్లాడుతూ తమ కుమార్తె ఏడో తరగతి వరకు చదివి కుటుంబ పోషణ నిమిత్తం చదువు మానివేసి కూలి పనికి వెళుతుండగా గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గణేష్ మాయమాటలు చెప్పి లొంగదీసుకున్నాడన్నారు.దీంతో పెళ్లి చేసుకోమని ఈ బాలిక వత్తిడి తేవడంతో పెండ్లి చేసుకోనని గణేష్ నిరాకరించడం వల్ల బాలిక మనస్థాపానికి గురై విషం తీసుకొని ఆత్మహత్యకు పాల్పడింది అని తెలిపారు. దీనిపై పోలీసులు స్పందించి తమ బాలికకు న్యాయం చేయాలని తండ్రి వేడుకుంటున్నాడు. అదే పోలీసులు గణేష్ పై ఫోక్స్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వెంటనే ఆపాలి

**– సీపీఎం జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాలన్**




**యలమంచిలి, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను వెంటనే ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జె.ఎన్.వి.గోపాలన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,గురువారం మండలం లోని చించినాడ గ్రామం అమర వీరుల స్మారక భవనం నందు సీపీఎం మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు బాతిరెడ్డి జార్జి అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో అమర వీరుల త్యాగాల ఫలితంగా నిర్మితమైన విశాఖ ఉక్కు కర్మాగారం దేశం లోనే ఒక ప్రముఖమైన పెద్ద పరిశ్రమగా స్థిరపడిందని దీనిలో గత 40 ఏళ్లుగా అనేక వేలమంది ఉపాధి పొందుతున్నారని, ఇటువంటి పరిశ్రమను ఏదో రకంగా మూత వేసి ప్రైవేటీకరణ చేయడానికి కేంద్రం చేస్తున్న కుట్రలను మన రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఇసుమంత కూడా అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదని స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటుపరం చేస్తే తమ మద్దతును ఉపసంహరించుకుంటామని కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా చెప్పే ధైర్యం ఈ కూటమి ప్రభుత్వానికి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్య కానేటిబాలరాజు,దేవ సుధాకర్, గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, తేనేటి స్టాలిన్, ముమ్మిడివరపు ఆంజనేయులు,పల్లేరు వెంకటస్వామి, బారతల పద్మరాజు,హరిద్వా నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కారం కోసం సిపిఎం ధర్నా



**యలమంచిలి,మేజర్ న్యూస్:** మండలంలోని చించినాడ గ్రామంలో తాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ శుక్రవారం స్థానిక సచివాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సమస్యతో గ్రామ ప్రజలునానా యాతనలు పడుతున్నారన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాపిరెడ్డి జార్జి,డి.వై ఎఫ్ ఐ నాయకులు తెన్నేటి స్టాలిన్, సిఐటియు మండల కార్యదర్శి దేవ సుధాకర్, గొల్లఏడుకొండల శ్రీనివాస్,ఆకుమర్తి ఏసురత్నం,ఐద్వా నాయకులు సరిపల్లి జయప్రభ, జిల్లెల్ల ప్రశాంతి,శెట్టి నాగమణి,ముస్కుడి జయశ్రీ తదితరులు. పాల్గొన్నారు.

# గ్రామ రెవిన్యూ సహాయకుడ్ని తహసీల్దార్ ధూషించడం అన్యాయం



**ఇరగవరం మేజర్‌న్యూస్** : యలమంచిలి మండల తాహిసీల్దార్ గ్రామ రెవిన్యూ సహాయకుడ్ని అసభ్య పదజాలంతో ధూషించడం అన్యాయమని పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం వి.ఆర్.ఏ డివిజన్ అధ్యక్షులు చదలవాడ రమేష్ అన్నారు. యలమంచిలి మండల వి.ఆర్.ఏ కొమ్మిరెడ్డి రామకృష్ణ ని తహసీల్దార్ విధినిర్వహణలో ఉండగా అసభ్యంగా ప్రవర్తిస్తూ మనోభావాలు దెబ్బతినే విధంగా ధూషించినందున పెద్ద ఎత్తున నిరసన తెలియజేసినట్లు చెప్పారు. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా వి.ఆర్.ఏలు నిరసన కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు అనంతరం నర్సాపురం సబ్ కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించినట్లు చెప్పారు. దింతో తాహిసీల్దార్ చేసింది తప్పేనని ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసనలు విరమించినట్లు చెప్పారు. చిరుద్యోగులపై ఇటువంటి చర్యలకు పాల్పడితే సహించబోమని హెచ్చరించారు. దీనిపై రాష్ట్రంలో అందరు గ్రామసహాయకులు కలసికట్టుగా పోరాడడం వలన న్యాయం జరిగిందని ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు.కార్యక్రమంలో వి.ఆర్.ఏల రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వీరబద్రరావు, పశ్చిమ గోదావరి వి.ఆర్.ఏ సంఘ జిల్లా అధ్యక్షులు బి. గణేశ్వరావు, ప్రధాన కార్యదర్శి మోటూరి మోషే, భీమవరం డివిజన్ అధ్యక్షులు సుబ్బారావు,23మండలాల వి.ఆర్.ఏ.లు పాల్గొన్నారు.

# మల్లుల అనురాధ మృతి తీరని లోటు

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్**

**ఏలూరు,మేజర్ న్యూస్** : సిపిఐ జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాసరావు సతీమణి, అరసం జిల్లా సమితి సభ్యురాలు, న్యాయవాది మల్లుల అనురాధ మృతి సిపిఐ,అరసం, మహిళా సమాఖ్యకు తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు.అనురాధ సిపిఐ సభ్యురాలుగా అరసం పశ్చిమగోదావరి జిల్లా కమిటీ సభ్యురాలుగా ఉంటూ ఆయా సంఘాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తూ పార్టీ, ప్రజా సంఘాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని కొనియాడారు.అనురాధ వామపక్ష భావజాలంతో అనేక కార్యక్రమాల్లోపాల్గొనిముందుండేవారన్నారు.పార్టీ కార్యక్రమాలలో క్రియాశీలకంగా పాల్గొంటున్న అనురాధ ఆకస్మికంగా మృతి చెందడం విచారకరం అని ఆమె మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.